క్లుప్తంగా

కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్‌గా శ్రీనివాస్‌గౌడ్


శ్రీనివాస్‌గౌడ్

ఆలేరురూరల్ : మండలానికి చెందిన పల్లె శ్రీనివాస్ గౌడ్‌ను కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కో–కన్వీనర్‌గా నియమిస్తూ గురువారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ హుండీ లెక్కింపు

భువనగిరి : పట్టణ శివారులోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ హుండీని గురువారం ఆలయ అధికారులు లెక్కించారు. గత సెప్టెంబర్ 30నుంచి ఈనెల 23వరకు భక్తులు హుండీలో వేసిన ఆదాయాన్ని లెక్కించగా మొత్తం రూ.1,27,900లు వచ్చినట్లు కార్యనిర్వాహణ అధికారి సీహెచ్ వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ నిర్వహణాధికారి నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది గోవిందు, జూనియర్ అసిస్టెంట్ వీరయ్య, అటెండర్ నిత్యానందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

రాజాపేట : యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వస్తున్నందున పార్టీ శ్రేణులు, ముఖ్యనాయకులు కార్యర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీకి అండగా నిలవాలి

చౌటుప్పల్ : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు ముందుకు వచ్చిన బీజేపీకి మాదిగలు అండగా నిలవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మునుగోడు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి, నాయకులు ఊదరి శ్యాంసుందర్, అరిగె శ్రీనివాస్, బోయ శ్రావణ్‌కుమార్, శ్రీకాంత్, గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన


వెల్మజాలలో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం సహకారంతో నేలతల్లి ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం పత్తి పంటల క్షేత్ర ప్రదర్శన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికా, స్విట్జర్లాండ్ దేశాల శాస్త్రవేత్తలు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి శాస్త్రవేత్తలు, ప్రముఖ విత్తన కంపెనీల వారు హాజరై పంటల తీరును పరిశీలించారు. కార్యక్రమంలో నేలతల్లి ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్ మంద రాములు, డైరెక్టర్లు మమత, వేణుగోపాల్‌రెడ్డి, రాజు, రవీందర్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి, తెలంగాణ ప్రొడక్షన్ మేనేజర్ యాదవరెడ్డి, శాస్త్రవేత్త రాజశేఖర్, రైతులు కృష్ణ, రాఘవరెడ్డి, నాగరాజు, భాస్కర్, వీరయ్య, మంజుల, శ్రావణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మద్దతు

భువనగిరిటౌన్ : సీపీఎం అభ్యర్థులకు సీఐటీయూ మద్దతు ఇస్తుందని సీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర కోశాధికారి రఘుపాల్ తెలిపారు. గురువారం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్థానిక జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక వర్గ పార్టీగా ఆవిర్భవించి నిరంతరం ప్రజల తరుపున పనిచేస్తున్న సీపీఎం అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ సీపీఎంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, పోతరాజ్ జహంగీర్, దేవేందర్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' చట్టం ఎత్తివేసేందుకు కుట్ర

భువనగిరి రూరల్ : ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని భువనగిరి సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం మండలంలోని అనాజిపురం, రెడ్డినాయక్‌తండా, పచ్చర్లబోర్డుతండా, జమ్మాపురం, కూనూరు, కేసారం, బాలంపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి చట్టం పరిరక్షణకు, సంవత్సరానికి 200రోజుల పనిదినాలు కల్పించాలని పోరాడుతున్న సీపీఎంను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, ఏదునూరి మల్లేశం, గునుగుంట్ల శ్రీనివాస్, బొల్లెపల్లి కుమార్, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, ఏదునూరి వెంకటేష్, కదారి కృష్ణ, ముచ్చపతి బాలయ్య, ముత్యాలు, గంటపాక శివ, బొల్లెపల్లి కిషన్, పాండు, బొల్లెపల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు

- ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

రాజాపేట : కేసీఆర్ పాలనలో గడపగడపకూ సంక్షేమ పథకాలు అందాయని, అందుకే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాల్వపల్లి, బసంతపురం, నెమిల, దూదివెంకటాపురం, లక్ష్మక్కపల్లి, సోమారం, బొందుగుల, పారుపల్లి, కుర్రారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారన్నారు. కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు తుంగ బాలు, జిల్లా నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, నాయకులు భాస్కర్‌గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, తిరుమలేష్, కృష్ణ, నాగరాజు, భిక్షపతిగౌడ్, విష్ణు, సంతోష్‌గౌడ్, కటుకం స్వామి, మేక సోమిరెడ్డి, యాకూబ్, పులి చంద్రయ్య, కనకరాజు, శివరాములు, సర్పంచ్‌లు ఇంజ నర్సయ్య, వెంకట్‌రెడ్డి, వస్పరి ధనలక్ష్మి, కర్ల కర్ణాకర్‌రెడ్డి, జూకంటి మమత, ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, గుంటి మధుసూదన్‌రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్‌సింగ్ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు(ఎం), పల్లెర్ల, లింగరాజుపల్లి, నర్సాపురం, దుప్పెల్లి, నర్సాపురం, రాఘవాపురం, పుల్లాయిగూడెం, కూరెల్ల, తుక్కాపురం, కప్రాయపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆలేరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గొంగిడి సునీతను మూడోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిక్కూ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్, కొప్పుల హరిదీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, నిమ్మరెడ్డి వెంకట్‌రెడ్డి, యాస ఇంద్రారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కాంబోజు భాను, ఎంపీటీసీ యాస కవిత, నాయిని నర్సింహరెడ్డి, సామ నరేందర్‌రెడ్డి, బీసు ధనలక్ష్మి, దొండ పురుషోత్తమరెడ్డి, వెంకటేశ్వర్లు, అజీమోద్దీన్ పాల్గొన్నారు.


రాజాపేట : దూదివెంకటాపురంలో మాట్లాడుతున్న గొంగిడి సునీత

గుండాల: మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు చామల సూరయ్యరెడ్డి, బండారు స్వామి, కన్నెబోయిన రాములు, ముక్కాముల కిష్టయ్య, మబ్బు చంద్రయ్య, శ్రీను, ఇట్టబోయిన రమేష్, ఉల్లంఘుల చందు, ఇందిరాల ఎలేందర్ గురువారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, సునీత సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొంగు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు తేర చిన్నపురెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎండీ ఖలీల్, మందడి రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దాచ ప్రసాద్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి సునీత


ఆత్మకూరు(ఎం): ప్రచారంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే ఆలేరు అభివృద్ధి సాధ్యం

మోటకొండూర్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కూతురు అంజలిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బొలగాని నాగమణి, ఎగ్గిడి కృష్ణ, ఎండీ బురాన్, బొట్ల శ్రీనివాస్, జివిలికపల్లి వెంకటేష్, నర్సింగ్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రలోభాలకు మోసపోవద్దు

- ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

ఆలేరురూరల్ : కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రలోభాలకు మోసపోవద్దని ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. ఆలేరు మండలంలోని మంతపురి, సాయిగుడెం, మందనపల్లి, కొల్లూరు, తూర్పుగుడెం, గొలనుకొండ, శారాజీపేట, టంగుటూరు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ పట్ల చూపిస్తున్న ఉత్సాహాన్ని చూస్తుంటే గెలుపు తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలన్నారు. ప్రాంతీయ పార్టీలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్, వెంటేష్, శ్రీనివాస్, రాజు, శంకర్ రమేష్, శివ పలువురు నాయకులు తదిరతులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న పడాల శ్రీనివాస్

ఓటమి భయంతోనే అసత్య ఆరోపణలు

యాదగిరిగుట్ట : ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బూడిద భిక్షమయ్యగౌడ్, ఎన్.డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీర్ల ఐలయ్యకు రాజకీయ గురువుగా ఉన్న భిక్షమయ్యగౌడ్‌కు కనీస గౌరవం ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. భిక్షమయ్యగౌడ్ గొంగిడి సునీత గెలుపుకు కృషి చేస్తుంటే బీర్ల ఐలయ్యకు భయం పట్టుకుందన్నారు. భిక్షమయ్యగౌడ్‌ను విమర్శిస్తున్న ఐలయ్యకు త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. మూడో సారి ఎమ్మెల్యేగా గొంగిడి సునీత గెలవడం ఖాయమన్నారు. సమావేశంలో పార్టీ మండల, పట్టణ సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్, పాపట్ల నరహరి, రైతు బంధు కన్వీనర్ మిట్ట వెంకటయ్యగౌడ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, జిల్లా నాయకులు పల్లెపాటి బాలయ్య ముదిరాజ్, నాయకులు పేరబోయిన సత్యనారాయణ, యాకూబ్, దేవేందర్, దావూద్, జమాల్, జంపాల రాజు, గుండ్లపల్లి లింగం నాయకులు తదితరులున్నారు.


మాట్లాడుతున్న బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్

ఓటు హక్కు వినియోగించుకోవాలి

యాదగిరిగుట్ట : అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి ఓటు హక్కుపై గురువారం పట్టణంలో ప్రజలకు వివరించారు. పట్టణ ప్రజలు ఓటు హక్కును బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్‌ను ఆకట్టుకునేలా మున్సిపల్ కార్యాలయంలోని పోలింగ్ బూత్ వద్ద సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశామన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు సెల్ఫీ తీసుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.


సెల్ఫీ పాయింట్ వద్ద యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామ ఎంపీటీసీ డాక్టర్ ఆకవరం లక్ష్మణాచారి గురువారం మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత రెండేళ్ల క్రితం గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరానన్నారు. అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వలేదని నిరాశ చెంది సొంత గూటికి చేరుకున్నానని ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య తదితరులున్నారు.


ఆకవరం లక్ష్మణాచారికి కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

'ఖోఖో' లో విద్యార్థుల ప్రతిభ


క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రామన్నపేట : మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాలల ఖోఖో పోటీల్లో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చారు. ఖోఖో బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాహతాఖానమ్ గురువారం వెల్లడించారు. ఖోఖో బాలుర విభాగంలో జి.బలరాం, జె.ఈశ్వర్, జి.కృష్ణ, కిషన్ ప్రతిభ కనబర్చి కోల్‌కతాలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నమెంట్‌కు, బాలికల విభాగంలో రేణుక, హసినాలు తమిళనాడులో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కోచ్ సుధాకర్, పీడీ అనితను ప్రిన్సిపాల్ అభినందించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో భువనగిరి పట్టణ బూత్ లెవల్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందజేశామన్నారు. పోలింగ్‌కు మరో ఐదు రోజులు మాత్రమే గడువు ఉందని నాయకులు, కార్యకర్తలు, బూత్‌లెవల్ కమిటీ నాయకులు ప్రతి ఓటర్‌ను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసే విధంగా నమ్మకం కల్గించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడు కిరణ్ కుమార్‌రెడ్డి, నాయకులు పెంట నర్సింహ పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి గురువారం పట్టణంలోని 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటరమణ, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, కౌన్సిలర్ చెన్న స్వాతి మహేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని 25, 27వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.


వలిగొండ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యం

వలిగొండ : తెలంగాణలోని సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని జంగారెడ్డిపల్లె, ఎం తుర్కపల్లి, మొగిలిపాక, వెల్వర్తి, కెర్చిపల్లి, పులిగిల్ల, గోలిగూడెం, సుంకిశాల, మల్లెపల్లి గ్రామాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉండాలని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, సురకంటి వెంకట్‌రెడ్డి, పనుమటి మమత నరేందర్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, శివశాంత్‌రెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, శివరాత్రి శ్రీను, మొగిలిపాక రమేష్, రాజు, శివరాత్రి వేణు, నర్సింహ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన సందెన శ్రీకాంత్, పరమేశ్‌లతో పాటు పలువురు నాయకులు గురువారం పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు, ఎంపీటీసీ శంకరమ్మకిష్టయ్య, ఉపసర్పంచ్ వట్టిపల్లి హంస బాలరాజు, వాకిటి మాధవరెడ్డి, ఐతరాజు భిక్షపతి, దిండు శశాంక్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలో గురువారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాపీ సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పట్టణ ఎన్నికల ఇన్‌చార్జ్ తడక రమేశ్, సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


భువనగిరి : కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జిట్టా బాలకృష్ణారెడ్డి


భూదాన్‌పోచంపల్లి: పార్టీలో చేరినవారితో బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్‌బాబు, మొలుగు లక్ష్మయ్య, మాధవిసత్యనారాయణ, చంద్రమౌళి, బాలరాజ్‌గౌడ్, కుమార్‌గౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

చౌటుప్పల్ : సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కండరాల క్షీణిత, వెన్నెముక బాధితులకు గురువారం పట్టణ కేంద్రంలోని షాదీఖానాలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రెట్టింపు అభివృద్ధి

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రెట్టింపు అభివృద్ధి జరుగుతుందని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన 60 మంది యువకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు. ఎస్సీ వర్గీకరణకు మోదీ సానుకూలంగా ఉన్నారన్నారు. బీజేపీ మేనిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కొంతం శంకర్‌గౌడ్, వంశీగౌడ్, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, రాజేందర్‌రెడ్డి, బస్వయ్య, బాల్‌నర్సింహ, లింగస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా : గూడూరు నారాయణరెడ్డి

వలిగొండ : భువనగిరి నియోజక వర్గ ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంగం, వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాల్వ, గొల్లెపల్లి, నేమిలకాల్వ, నాగారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. వలిగొండ మండలాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తానన్నారు. మండల కేంద్రంలో సొంత నిధులతో విద్యార్థులకు డిగ్రీ కళాశాల నిర్మిస్తానన్నారు. ఈ ప్రాంత మూసీ నదిని ప్రక్షాళన చేపడతానన్నారు. ఈ ప్రాంతానికి ఐటీ కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానని ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికల్లో ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి పథంలోకి తెస్తానని అన్నారు. కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, పనుమటి జగన్‌మోహన్ రెడ్డి, చందా మహేందర్, చిట్టెడి అభితేజ్ రెడ్డి, నాగెల్లి సుధాకర్, మహీముద్దీన్, నరోత్తం రెడ్డి, చిక్క కృష్ణ, వెలిమినేటి వెంకటేశం, వట్టిపెల్లి సంతోష్ పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : పార్టీలో చేరిన వారితో బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి


భూదాన్‌పోచంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న గూడూరు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు

నారాయణ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో గూడూరు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు డాక్టర్ గూడూరు స్రవంతి, లక్ష్మి, కల్యాణిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా ఏవీఎం మిషన్‌తో ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుర్కంటి జ్యోతి, కిసాన్‌మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, ఒంటెద్దు సత్యం, లింగస్వామి పాల్గొన్నారు.

బీబీనగర్ : భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో నారాయణరెడ్డి కుమారుడు, కోడలు స్రవంతి ప్రణయ్‌రెడ్డిలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించిన ఏకైక అభ్యర్థి నారాయణరెడ్డి అని, ఆయన గెలిచిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పొట్ట నవీన్, పృథ్వీరాజ్, సత్యనారాయణ, సాయిప్రసాద్, శివకుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన పసునూరి వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడితో పాటు మోత్కూరు జెడ్పీ పాఠశాలలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు మెరుగు రాజశేఖర్, కొప్పుల సోమిరెడ్డి, జిక్కి సరిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

భువనగిరిటౌన్ : బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కాశపాక మహేశ్, కో కన్వీనర్ కావలి యాదయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సమస్యలు విస్మరించిన ప్రభుత్వాలను నిలదీయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మూడవసారి అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పాలనకు చరమ గీతం పాడాలన్నారు. బస్వాపురం ముంపు బాధితులకు పరిహారం ఇవ్వలేదన్నారు. ప్రజా సంఘాల నాయకులపై, ప్రశ్నించే గొంతులపై నిత్యం నిర్బంధం ప్రయోగిస్తూ ఉపా కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణ అంటూ అప్పుల తెలంగాణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసాల బాలస్వామి, బాలకృష్ణ, హేమలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆలేరు అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఆలేరులో గొంగిడి సునీత చేసిందేమి లేదన్నారు. ఇటీవల పెద్దకందుకూరు సీపీఎం సర్పంచ్‌పై ఇష్టానురీతిలో మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకందుకూరు సర్పంచ్ బీమగాని రాములు, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహ, మాటూరి బాలరాజ్, కాల్నె స్వామి పాల్గొన్నారు.

ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా : సామేల్

అడ్డగూడూరు : ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కంచనపల్లి, జానకీపురం గ్రామల్లో వివిధ పార్టీలకు చెందిన యువకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి, చేడె చంద్రయ్య, ఐటికాల చిరంజీవి, పెర్రపాటి యుగేంధర్, తుమ్మల వెంటకట్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రచార రథంపై తోపులాట

చౌల్లరామరంలో మందుల సామేల్ రోడు షో నిర్వహిస్తుండగా ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కమ్మంపాటి కుమార్‌ను ప్రచార రథంపైకి ఆహ్వానించారు. సర్పంచ్ జోజి ప్రచారం రంథం పైకి కమ్మంపాటి కుమార్ ఎక్కొద్దని నెట్టారు. దీంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ జోజికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు వారిని సముదాయించడంతో ర్యాలీ కొనసాగింది. గ్రామ చౌరస్తాలో కుమార్ ప్రచార రథంపై మాట్లాడుతున్న సమయంలో సర్పంచ్ జోజి ప్రచారథంపై నుంచి కుమార్‌ను మళ్లీ నెట్టేశాడు. కుమార్ పైనుంచి కిందపడి స్పృహతప్పడంతో అతడిని సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.